క్లుప్తంగా

నేడు డిప్యూటీ సీఎం రాక

కమలాపురం: కమలాపురం మండలంలోని సంబటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, విలేజ్ క్లినిక్, రైతు భరోసా, మినరల్ వాటర్ ప్లాంట్, వాటర్ కూలింగ్ మిషీన్ ప్రారంభించేందుకు డిప్యూటీ సీఎం అంజద్ బాషా, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్జేడీ నాగలింగారెడ్డి

వేంపల్లె : పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కళాశాలల ఆర్జేడీ నాగలింగారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురువారం ఆ కళాశాలలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల సిబ్బంది తదితర వివరాలను ప్రిన్సిపల్ డా.యోగాంజనేయులుతో కలిసి చర్చించారు. అనంతరం అధ్యాపకులకు, సిబ్బంది పలు సూచనలు సలహాలు చేశారు. కళాశాల సిబ్బంది మహేష్ రావు, గంగాధర్, సుబ్బారెడ్డి, రమేష్, పిడి తేజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

సింహాద్రిపురం : మండలంలోని సుంకేసుల సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల పరిధిలోని ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాలీ, జీఎస్టీ, కంప్యూటర్ కోర్సుల్లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉన్నతి ఫౌండేషన్ అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణులై ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు ఇందుకు అర్హులన్నారు. అభ్యర్థులు 18–26 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. వివరాలకు 90004 87423 నెంబరులో సంప్రదించాలన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

పెండ్లిమర్రి: పెండ్లిమర్రి మండలంలోని ఇసుకపల్లె, గంగనపల్లె, తుమ్మలూరు గ్రామాలల్లో చేపట్టిన భవన నిర్మాణాల ప్రారంభోత్సవానికి శుక్రవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి హాజరవుతారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకపల్లె, తుమ్మలూరు గ్రామాలల్లో పూర్తి అయిన ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్‌లు ప్రారంభిస్తారన్నారు. అనంతరం గంగనపల్లెలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొటారని వివరించారు.

25న 'జగనన్నకు చెబుదాం'



అధికారులను సూచనలు ఇస్తున్న ఆర్డీఓ

జమ్మలమడుగు: మండలంలో ఈనెల 25న జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు అందరు కలిసికట్టుగా విధులను నిర్వహించాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆర్డీఓ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించటానికి సభావేదిక ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయరామ రాజుతోపాటు జిల్లా స్థాయి అధికారులందరూ హాజరు కానున్నారు. ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులు తీసుకుని వాటిని పరిష్కరిస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామి రెడ్డి పాల్గొన్నారు.

సన్మానం



హీరో మహేష్‌ను సన్మానిస్తున్న చైర్మన్ చిన్నప్ప

పులివెందుల రూరల్ : మా ఊరి సినిమా నిర్మించి నటించిన పులివెందుల ప్రాంత వాసులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప పేర్కొన్నారు. మా ఊరి సినిమా హీరో మహేష్, నిర్మాత మంజునాథరెడ్డితో పాటు చిత్రంలో వివిధ పాత్రల్లో నటించిన నటీనటులను గురువారం సుజాత థియేటర్ వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్నప్ప మాట్లాడుతూ మన ఊర్లను, మనవాళ్లను సినిమా తెరపై చూస్తుంటే చాలా గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. వర్తమాన కళాకారులను ప్రోత్సహిస్తున్న నిర్మాత, నటుడు మంజునాథ రెడ్డి సేవలను ఆయన కొనియాడారు. ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, స్నేమితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్య, వైద్యంపై ప్రభుత్వం దృష్టి

ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



పెద్దచెప్పలి సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు, గురువారం ఆయన స్థానిక మైనార్టీ కాలనీలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, అలాగే వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి మైనార్టీ నాయకులు, కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ బాషా, మండల కో–ఆప్షన్ నెంబర్ వారిష్, ఎంపీటీసీ, సాదక్ అలీ, ఉప సర్పంచ్ జుమన్, పాఠశాల కమిటీ చైర్మన్ అబ్దుల్ రబ్, హస్రత్, జెడ్పీటీసీ ముదిరెడ్డి దిలీప్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సీపి మండల కన్వీనర్ జి ఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం

కమలాపురం: జాతిపిత మహాత్మా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పెద్దచెప్పలిలో రూ. 40లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పి. సుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, చంద్రలీల, ఆచారి, ఎస్సీ పుల్లారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, చంద్రపాల్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం



చెన్నూరు: స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



వీఎన్ పల్లె: జగనన్న సురక్షలో పేర్ల నమోదు

చెన్నూరు : ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజలందరికీ మెరుగైన వైద్య సదుపాయం కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, గురువారం ఆయన స్థానిక భారతి హైస్కూల్‌లో సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వం అన్న నినాదంతో ప్రజల వద్దకే వెళ్లి అక్కడే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అలిదెన సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై రోగులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, మండల వైద్యాధికారులు జ్యోతి, మహ్మద్ తాహ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజాదర్బార్‌లో ప్రజా సమస్యలు వింటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్‌రెడ్డి

పులివెందుల రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజాదర్బార్‌కు పులివెందుల నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు విన్న ఆయన వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించండి

ప్రజాదర్బార్‌లో పలువురు యువతి, యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పందించి ప్రైవేట్ పరిశ్రమల్లో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

జీవనోపాధికి ఇబ్బంది కలిగించద్దు

పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో శ్రీరామాహాల్ బైపాస్ రోడ్డులో ఉన్న దుకాణాలను రోడ్డు విస్తరణ సమస్యలను పలువురు దుకాణాదారులు ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యను ఎంపీ సావధానంగా విన్నారు. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

మౌళిక సదుపాయాలు త్వరగా పూర్తి చేయాలి

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, మండలాల్లో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మెన్ చిన్నప్ప, సివిల్‌సప్‌లై డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అజ్జుగుట్టు భాస్కర్ రెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, మరక శివకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

వైఎస్ మనోహర్‌రెడ్డి



జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన స్థానిక శ్రీరామా టెంపుల్ సచివాలయం పరిధిలోని నగరిగుట్ట, తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి అధికారుల ద్వారా పరిష్కరించారు. వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్‌లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు గుల్జార్, సుజాత, పార్నపల్లికిశోర్, డేనియల్‌బాబు, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ చంద్రమౌళి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వైద్యం.. ఆరోగ్య సురక్ష లక్ష్యం

గుంతబజారు సచివాలయం పరిధిలోని భాకరాపురం హెల్త్‌సెంటర్, నగరిగుట్ట హెల్త్ సెంటర్‌లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఎటువంటి ఖర్చు లేకుండా వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో పౌష్టికాహారాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైస్ చైర్మెన్ హాఫీజుల్లా, కమీషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డితో కలిసి పాత మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్, వివిధ రకాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.

ప్రతి ఇంటికి వైద్యం.. జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



వేంపల్లె.. సంపూర్ణ పోషణ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ లక్ష్మిగాయత్రి



లింగాల: మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి

వేంపల్లె : ప్రతి ఇంటికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం సంపూర్ణ ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టిందని వేంపల్లె మండల అధ్యక్షురాలు లక్ష్మిగాయత్రి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐదవ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించి గర్భవతులకు శ్రీమంతాలు జరిపించారు. సచివాలయ కన్వీనర్లు నాగేష్, బ్రహ్మకుమార్ అంజి, భవాని, గృహసారథులు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

లింగాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని ఎంపీపీ రమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇప్పట్ల సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ రమాదేవి జెడ్పీటీసీ పుష్ప, అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, నాగభూషణంరెడ్డి, బాబురెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మెడికలాఫీసర్ సుభాషిణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు మేలు

కొండాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని గ్రామ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని బురుజుపల్లె గ్రామ సచివాలయం లో వైద్యులు రేహాన, సాంబశివారెడ్డి,రియాజ్, రక్షిత్ వచ్చిన ప్రజలకు వైద్యసేవలు నిర్వహించారు. శ్రీనివాసులరెడ్డి, ఆర్ ఐ ఇన్‌చార్జి ఆనంద్, బి. కొట్టాలపల్లె సర్పంచ్ శివారెడ్డి ఎ ఎన్ఎం అనురాధ,నీలిమా,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

పెండ్లిమర్రి: పేద ప్రజల ఆరోగ్యం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆగ్రో కార్పోరేషన్ డైరెక్టర్ చావలి శివ, జేసీఎస్ మండల కన్వీనర్ రామ మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నందిమండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలోఎంపీటీసీ సురేష్,లలిత, తహశీల్దార్ ఉదయ బాస్కర్ రాజు,ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



వైద్య శిబిరంలో పాల్గొన్న వి. బ్రహ్మయ్య

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేకాధికారి వి బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాని పరిశీలించారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ రహంతుల్లయ్య, ఎంపిటీసీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, వైద్యులు డాక్టరు సాయిచరిత, డాక్టరు ఎస్ పద్మావతి, ప్రత్యేక వైద్యులు కిషోర్, వినయ్‌లతో పాటు ఇతర అధికారులు, గ్రామ సచివాయల సిబ్బంది ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని.. గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. గురువారం మండల సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడూతూ రానున్న 10 రోజులు తుఫాను ప్రభావం వల్ల వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆమె సూచించారు. మండలంలోని గ్రామాల్లో రానున్న రోజుల్లో ఎక్కడ త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చూడలన్నారు. ఎంపీడీఓ వై. రామచంద్రారెడ్డి మాట్లాడూతూ మండలంలో సామూహిక మరుగుదొడ్లను తొలగిస్తామన్నారు. ప్రజలు వ్యకిగత పరిశుభ్రత పాటించి వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకుంటే డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లలో వేస్తామని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైన తాగునీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. మండల ఉపాధ్యక్షుడు రామయ్య, జెడ్పీటీసీ మహలక్ష్మీ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రమణారెడ్డి, తహశీల్దార్ తిరుపతయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

యాప్ డౌన్లోడ్ చేయండి

సింహాద్రిపురం : వైద్యం ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందించడానికి వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న అన్ని కుటుంబాల వారికి ఆండ్రాయిడ్ ఫోన్‌లో తప్పనిసరిగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయాలని వాలంటీర్లకు సూచించారు. గురువారం వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

వేడుకగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



చెన్నూరు : దసరా శరన్నవరాత్రు ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన చెన్నూరులో దసరా ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు.ఐదవ రోజు గురువారం చెన్నూరు శ్రీ రామలింగ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి గణపతి పూజ అభిషకములు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల నుంచి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు,

జయములియ్యవే జగజ్జననీ...



కమలాపురంలో శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న కన్యకాపరమేశ్వరీ దేవి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం కన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులను కరుణించారు. ఓ చోట అన్నపూర్ణగా.. మరో చోట రాజరాజేశ్వరిగా దర్శనమివ్వగా.. ఇంకో చోట పార్వతీ దేవిగా.. వనవిహారిగా అనుగ్రహించారు.

– సాక్షి, నెట్‌వర్క్



సింహాద్రిపురం: బాలాత్రిపుర సుందరిదేవి అలంకరణ



జమ్మలమడుగు: రాజరాజేశ్వరిదేవిగా కన్యకాపరమేశ్వరి



వీఎన్‌పల్లె: విజయలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన పార్వతీదేవి



ముద్దనూరు రాత్రి అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



యర్రగుంట్లలో శ్రీ ఏరువాకగంగమ్మతల్లి దేవాలయంలో శ్రీ పార్వతిదేవిగా..



వేంపల్లె: వనవిహారిణిదేవి అలంకరణలో అమ్మవారు